**అడవిలో 30 గంటల నరకం**

బంధువుల ఇంటికి వెళుతూ దారి తప్పి దట్టమైన అడవిలో చిక్కుకుపోయిన ఓ వృద్ధురాలు సుమారు 30 గంటల పాటు నరకయాతన అనుభవించారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంలో రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపిన ఆమెను పోలీసులు డ్రోన్ కెమెరా సాయంతో గుర్తించి సురక్షితంగా ఇంటికి చేర్చారు. పల్నాడు జిల్లా బండ్లమోటు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక




సూర్యాపేట | శనివారం | 25-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:260 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## పాకిస్థాన్‌కు మరో షాక్

- పాకిస్థాన్‌కు ప్రవహించే కునార్ నదిపై డ్యామ్ నిర్మాణానికి ఆఫ్ఘన్ నిర్ణయం
- వీలైనంత వేగంగా పనులు ప్రారంభించాలని తాలిబన్ సుప్రీం లీడర్ ఆదేశం
- సరిహద్దు ఘర్షణల తర్వాత నీటి హక్కులపై దృష్టి సారించిన తాలిబన్లు
- భారత్ తర్వాత ఇప్పుడు ఆఫ్ఘన్ వంతు వచ్చిందంటున్న విశ్లేషకులు



**అక్టోబర్24,(నిజం చెప్తుతాం)**

ఇప్పటికే భారత్‌తో జల వివాదాలతో సతమతమవుతున్న పొరుగు దేశం పాకిస్థాన్‌కు తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్థాన్ గట్టి షాక్ ఇచ్చింది. పాకిస్థాన్‌కు ప్రవహించే కీలకమైన కునార్ నదిపై భారీ డ్యామ్‌ను నిర్మించి, నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని నిర్ణయించింది. ఈ మేరకు డ్యామ్ నిర్మాణ పనులను వీలైనంత వేగంగా ప్రారంభించాలని తాలిబన్ సుప్రీం లీడర్ మౌల్వీ హిబతుల్లా అఖుంద్జాదా జల, ఇంధన మంత్రిత్వ శాఖను ఆదేశించారు. ఇరు దేశాల మధ్య ఇటీవలే జరిగిన భీకర సరిహద్దు ఘర్షణల్లో వందలాది మంది మరణించిన కొన్ని వారాలకే అఫ్గానిస్థాన్ ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం.ఆఫ్ఘన్ జల, ఇంధన మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. విదేశీ సంస్థల కోసం ఎదురుచూడకుండా, దేశీయ కంపెనీలతోనే ఒప్పందాలు కుదుర్చుకోవాలని సుప్రీం లీడర్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు సమాచార శాఖ ఉప మంత్రి ముహాజెర్ ఫరాహీ ఎక్స్ వేదికగా తెలిపారు.






## ప్రైవేట్ బస్సులో అగ్ని ప్రమాదం

### ప్రమాదంలో 20 మంది ప్రయాణికుల సజీవ దహనం

- గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాలు, ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం
- డీఎన్ఏ పరీక్షల రిపోర్టుల ఆధారంగా మృతదేహాల అప్పగింత
- నలుగురు క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స

**కర్నూలు, అక్టోబర్24,(నిజం చెప్తుతాం)**

కర్నూలు సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో జరిగిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో సుమారు 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా, మృతదేహాలను వెలికితీశారు. అయితే, మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది.ఈ నేపథ్యంలో, ఘటనా స్థలంలోనే వైద్య బృందాలు పోస్టుమార్టంతో పాటు డీఎన్ఏ పరీక్షల కోసం నమూనాలను సేకరిస్తున్నాయి. డీఎన్ఏ రిపోర్టులు వచ్చిన తర్వాత, వాటి ఆధారంగా మృతులను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు బంధువులు సంయమనం పాటించాలని ఆయన కోరారు.మరోవైపు, ఈ ప్రమాదంలో గాయపడిన వారి గురించి కూడా సూపరింటెండెంట్ వివరాలు తెలిపారు. మొత్తం 12 మందికి ఆసుపత్రిలో వైద్యం అందించగా, స్వల్ప గాయాలైన 8 మందికి ప్రథమ చికిత్స చేసి డిశ్చార్జి చేసినట్టు చెప్పారు.



హైదరాబాద్‌లో సెక్స్ రాకెట్

## గుట్టురట్టు

- బంజారాహిల్స్ హోటల్‌లో వ్యభిచారం
- ప్రధాన నిర్వాహకుడితో పాటు ఏడుగురు విటులు, రిసెప్షనిస్ట్ అరెస్ట్
- యువతులకు ఉద్యోగాల ఆశ చూపి వ్యభిచారం

**హైదరాబాద్,అక్టోబర్24,(నిజం చెప్తుతాం)**

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో గుట్టుగా సాగుతున్న ఓ భారీ వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు ఛేదించారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌ను కేంద్రంగా చేసుకుని సాగుతున్న ఈ దందాపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్, బంజారాహిల్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిర్వాహకులతో పాటు విటులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా చెర నుంచి ఉజ్బెకిస్థాన్ యువతితో సహా ముగ్గురు మహిళలను రక్షించారు.




## దుమ్మురేపిన యూపీఐ లావాదేవీలు

- పండగ పూట యూపీఐ లావాదేవీల ఆల్ టైమ్ రికార్డ్
- అక్టోబర్ 18న ఒక్కరోజే రూ. 1.02 లక్షల కోట్ల చెల్లింపులు
- జీఎస్టీ తగ్గింపుతో వినియోగం పెరిగిందన్న నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,అక్టోబర్24,(నిజం చెప్తుతాం)**

ఈ దీపావళి పండగ సీజన్‌లో భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ సరికొత్త చరిత్ర సృష్టించింది. అక్టోబర్ 18న ఒక్కరోజే రికార్డు స్థాయిలో 75.4 కోట్ల లావాదేవీలు జరిగాయని, వాటి మొత్తం విలువ రూ. 1.02 లక్షల కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం వెల్లడించారు.

## 2047 నాటికి ఏపీ గ్లోబల్ పవర్ హౌస్

- ఆస్ట్రేలియాలో పెట్టుబడిదారుల సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్
- గత 16 నెలల్లోనే 117 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించామన్న మంత్రి

**అమరావతి,అక్టోబర్24,(నిజం చెప్తుతాం)**

ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనమిక్ పవర్ హౌస్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన మెల్బోర్న్‌లో ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ ప్రతినిధులతో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



## 2029 నాటికి ఏపీలో ప్రపంచస్థాయి విద్య

**అమరావతి,అక్టోబర్24, (నిజం చెప్తుతాం)**



2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేడ్ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

- ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం
- హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తుండగా ప్రమాదం
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేషియా

**న్యూఢిల్లీ,అక్టోబర్24,(నిజం చెప్తుతాం)**



కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం( సంభవించింది. మంటలు చెలరేగి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు పూర్తిగా దగ్ధం అయింది. పల్సర్ బైక్ ను ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగాయి. వోల్వా బస్సు మంటల్లో పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు మోడీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం చాలా బాధాకరం అన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ. 50 వేల తక్షణ సాయం అందిస్తున్నట్లు ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం

- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 2 లక్షల చొప్పున ప్రకటించిన ప్రభుత్వం
- ప్రైవేట్ బస్సుల వేగాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు
- ఏపీ, కర్ణాటక మంత్రులతో త్వరలో సమావేశం
- బస్సుల ఓవర్ స్పీడ్ నియంత్రణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు




**హైదరాబాద్,అక్టోబర్24, (నిజం చెప్తుతాం)**

కర్నూలు వద్ద జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ దుర్ఘటనలో మరణించిన తెలంగాణ వాసుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలూ తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.



## కివీస్‌పై భారత్ ఘన విజయం

- డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 53 పరుగుల తేడాతో గెలుపు
- ఈ గెలుపుతో సెమీ ఫైనల్‌కు అర్హత సాధించిన టీమిండియా

మహిళల ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు అదరగొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించి న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా ఓవర్లు కుదించిన ఈ మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 53 పరుగుల తేడాతో గెలిచి సెమీ ఫైనల్‌లో అడుగుపెట్టింది. భారత బ్యాటర్లు స్మృతి మంధాన (109), ప్రతీక రావల్ (122) శతకాలతో చెలరేగగా, కివీస్ బ్యాటర్లు బ్రూక్ హాలిడే (81), ఇసబెల్లా గేజ్ (65 నాటౌట్) పోరాడినా ఫలితం లేకపోయింది.

# గోసంరక్షకుడు సోను సింగ్ పై కాల్పులు జరిపిన వ్యక్తిపై కఠినంగా శిక్షించాలి విశ్వహిందూ పరిషత్ డిమాండ్





అక్టోబర్ 24 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ) హైదరాబాద్ భాగ్యనగర్ సమీపంలోని రాంపల్లి ప్రాంతంలో గోసంరక్షకుడు సోను సింగ్ పై జరిగిన కాల్పుల సంఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ ఘటనపై విశ్వహిందూ పరిషత్ నిర్మల్ జిల్లా శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విశ్వహిందూ పరిషత్సంస్థ ప్రతినిధులు పేర్కొంటూ, “సామాజిక శాంతి భద్రతలు కాపాడడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా నిరోధక చర్యలు తక్షణమే చేపట్టాలి, అని హితవు పలికారు. “దర్యాప్తును వేగవంతం చేసి, అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి న్యాయం అందించాలి. చట్ట విరుద్ధంగా ఆయుధాలు కలిగి ఉన్న వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.”నగర పరిసర ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని, ముఖ్యమైన మార్గాల్లో 24 గంటల లో పోలీసు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని వారు సూచించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ విటల్, కార్యదర్శి మూర్తి ప్రభు పాతర్ల నరేష్ బజరంగ్దళ్ జిల్లా సంయోజకతదితరులు జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు.

# భీమన్న గుట్టని ముద్దిరాజులకే కేటాయించాలని విజ్ఞప్తి

**- ఆర్డీవో కు వినతి పత్రం**

అక్టోబర్ 24 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)



భీమన్న గుట్ట భూ కేటాయింపుపై ముదిరాజ్ సంఘం విజ్ఞప్తినిర్మల్ జిల్లా కేంద్రంలోని భీమన్న గుట్ట స్థలంపై భూ కేటాయింపు విషయంలో ముదిరాజ్ సంఘం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించారు భీమన్న గుట్ట ప్రాంతం తమ కులపారంపర్య ఆరాధ్య స్థలం కాగా, గత అనేక దశాబ్దాలుగా భీమన్న దేవుడిని ఆరాధిస్తూ, ఆ ప్రాంతంలో పండ్ల సాగు ద్వారా జీవనోపాధి కొనసాగిస్తున్నామని చెప్పారు.వారి వివరాల ప్రకారం, 2003 సంవత్సరంలో జరిగిన సర్వేలో సర్వే నెంబర్ 530లోని సుమారు 63 ఎకరాల స్థలం ముదిరాజ్ సమాజానికి సంబంధించినదిగా అధికారికంగా గుర్తించబడిందని తెలిపారు. అయితే, తాజాగా ఆ ప్రాంతంలో ప్రభుత్వ నిర్మాణాలు కమ్యూనిటీ హాల్ల నిర్మాణానికి చర్యలు ప్రారంభమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, తమ వారసత్వస్థలమైన భీమన్న గుట్టలో భీమన్న దేవాలయం, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కనీసం 15 ఎకరాల భూమిని కేటాయించాలని సంఘం రెవెన్యూ అధికారులను కోరారుఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ముదిరాజ్ సంఘం, నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# బ్రహ్మేశ్వర మహాకాళి ఆశ్రమాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తాం





**- శ్రీ శ్రీ సరస్వతి ఆనంద్ మహారాజ్**

లోకేశ్వరం, అక్టోబర్ 24 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన బ్రహ్మేశ్వర మాహాకాళ్ ఆశ్రమంలో శ్రీ శ్రీ సరస్వతి ఆనంద్ మహారాజ్ ఉజ్జయిన్ మహారాజ్ శుక్రవారం భక్తులకు 50 చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి తర్వాత రోజున జరుపుకొనే ఒక అద్భుతమైన కార్యక్రమమని. సోదరులకు సోదరీమణులు భోజనం పెట్టడం, నూతన వస్త్రాలు సమర్పించడం ప్రత్యేకత అని అన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించడంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆయన అన్నారు.ఆలయాలు భారతీయసంస్కృతికి, సంప్రదాయాలకు పునాదిగా నిలుస్తాయని అవి సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకలుగా ఉన్నాయన్నారు అనేక మంది స్వామీజీలు ఆలయాలనిర్వహణలో చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో బ్రహ్మేశ్వర మహాకాళ్ ఆశ్రమ ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బ్రహ్మేశ్వర మహాకాళ్ ఆశ్రమం తరపున నోటు బుక్స్, ఇతరత్రా వస్తువులు అందించడం జరుగుతుందన్నారు.

# విద్యార్థులకు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



ఇచ్చోడ అక్టోబర్ 24,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని డ్రైడేలో భాగంగా ఎస్సీ కాలనీ ఇచ్చోడ లో శుక్రవారం పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్,కిరణ్ కుమార్ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.ఈ వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్ల,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులకు సూచించారు. ఎస్సీ కాలనీ లో ఎంపీపీఎస్ స్కూల్ లో విద్యార్థులకు ఆరోగ్య పాఠశాల అదేవిధంగా వ్యాధుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి సిహెచ్ఓ, ఉత్తమ్ సింగ్ హెచ్ ఎస్, రాథోడ్ కైలాష్, సుభాష్ హెచ్ఏ, సుధారాణి,పద్మ ఏఎన్ఎంఎస్ , వసంత్, సుభాష్ , బ్రీతింగ్ చెక్కర్స్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

# పాఠశాలకు స్మార్ట్ టీవీ అందజేసిన దంపతులు!!

జన్నారం,అక్టోబర్ 24,(నిజం చెపుతాం న్యూస్)







జన్నారం మండలంలోని ధర్మారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి మగ్గిడి తిరుపతి దంపతులు స్మార్ట్ టీవీని అందజేశారు.ఆ పాఠశాలలో తాను విద్యను అభ్యసించి,తన చదువుకు కొలువైన పాఠశాలలో తన వంతు సాయంగా 32 ఇంచుల స్మార్ట్ టీవీని ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఆయన టీవీని పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించాలని ఆయన సూచించారు.తను చదువుకున్న పాఠశాలలో ఇలాంటి సాయం చేసినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని,ఇలాంటి అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని,పిల్లలు చదువుకుని ఉన్నతమైన స్థానాలలో నిలవాలని ఆయన మాటల్లో తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాద్యాయ బృందం తరుపున తిరుపతి దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



ఇచ్చోడ అక్టోబర్ 24,(నిజం చెపుతాం): ఇచ్చోడ మండల కేంద్రంలోని సత్ నంబర్ గ్రామంలో అలాగే ఇస్లాం నగర్,లో మండల పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం, నోటి నుంచి తీగలాగా చొంగ కారడం, నిరసం,నోరు, కాలిగిట్టెల మధ్యలో పుండ్లు రావడం, అలాగే చూడండి పశువులు ఇసుక పోవడం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, రమేష్, గంగయ్య, శ్రీనివాస్, పాడి రైతులు, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజార్షి షా



ఇచ్చోడ అక్టోబర్ 24,(నిజం చెపుతాం): ఇచ్చోడ మండల కేంద్రంలోని బోరిగామ గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో వయో వృద్ధుల సంఘం గురువారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరై ఆయన మాట్లాడారు. వయో వృద్ధులను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అధికారులనుఆయనఅభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయో వృద్ధుల సంఘం అధ్యక్షుడు దేశ్పాండే, ఉపాధ్యక్షులు గంగాధర్, వాయ్యో వృద్ధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి గేదె మృతి



అక్టోబర్ 24 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగాల్పేట్ శివారులో దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. ఆదుముల్ల నారాయణకు చెందిన గేదె పంటచేనులో మేతకు వెళ్లిన సమయంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి మృతి చెందింది.స్థానిక సమాచారం ప్రకారం, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రైతు నారాయణ తెలిపిన ప్రకారం, తన గేదె సుమారు లక్ష రూపాయల విలువగలదని, ప్రభుత్వం తనకు తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాడు విద్యుత్ శాఖ అధికారులు సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. స్థానికులు ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాలభైరవ స్వామి గుడిలో ఆకాశదీప మహోత్సవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 నిజం చెబుతాం ఉప్పల్ హెచ్ఎం డీఏ లేఔట్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ ఆలయంలో అమావాస్య విశేష పూజలు అనంతరము కార్తీక మాస ఆరంభోత్సవాలు ఘనంగా జరిగాయి ఉదయం స్వామివారికి అభిషేకము అర్చన సాయంత్రం స్వామివారికి అర్చన అనంతరము ఆకాశ దీప అలంకరణ కాలభైరవ దేవాలయ అర్చకులు రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఇంచార్జ్ పూజల ప్రభాకర్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆలయ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# హుజుర్నగర్లో 25,26 న మెగా జాబ్ మేళా.

**- మండల పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**
**- కొణతం చిన్న వెంకటరెడ్డి- నూకల సందీప్ రెడ్డి.**





నేరేడుచర్ల, అక్టోబర్ 24/నిజం చెపుతాం న్యూస్:హుజూర్ నగర్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాలను ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులుకు ఉపాధి కల్పించాలని సంకల్పంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరుద్యోగ జాబ్ మేళా ను హుజూర్నగర్ లో ఏర్పాటు చేశారు.నేరేడుచర్ల పట్టణ,మండలంలోని నిరుద్యోగ గ్రామీణ యువతీ యువకులు కు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో హుజూర్నగర్ ఎమ్మెల్యే భారీ నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో అక్టోబర్ ది.25, 26 తేదీలలో శనివారం, ఆదివారం,రోజున హుజూర్ నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ హుజూర్నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వెనుక స్కూల్ ఆవరణలో భారీ ఉద్యోగ జాబ్మేళానిర్వహిస్తున్నారు శుక్రవారంనేరేడుచర్ల మండలం,పట్టణం,గ్రామీణప్రాంతాలలో నిరుద్యోగులుఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హుజూర్నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో నిరుద్యోగ జాబ్ మేళా నిర్వహించడం పెద్ద పెద్ద కంపెనీలు సింగరేణి కాలరీస్ (%ూజజూ) లిమిటెడ్ వారి, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సహకారంతో. 250 ప్రైవేట్ సంస్థల కంపెనీలలో 2000 నుండి 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శుక్రవారం వరకు 30 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ఈ నిరుద్యోగ జాబ్ మేళాకునిరుద్యోగ లకువిద్యా అర్హతలుపదవతరగతి,ఇంటర్,,పాలిటెక్నికల్,డిప్లమా,డిగ్రీ,బీటెక్,పీజీ,ఫార్మసీ,విద్యనభ్యసించి ఉత్తీర్ణులై ఖాళీగా ఉన్న నిరుద్యోగులు ఈ జాబ్ మేళా నుసద్వినియోగంచేసుకోవాలనిఈ నిరుద్యోగ జాబ్ మేళాకు వెళ్లే వారికి నేరేడుచర్లపట్టణ,మండలంలోఉచిత బస్సు సౌకర్యం హుజూర్నగర్ లో టిఫిన్, భోజనం, స్నాక్స్, సదుపాయం జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులకు ఏర్పాటు చేయడం జరిగింది. నేరేడుచర్ల మండలం, పట్టణం గ్రామీణ ప్రాంత లోని నిరుద్యోగులందరూ హుజూర్నగర్ జాబ్ మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతి,యువకులందరూసరైనసమయంలోహాజరుకాగలరుని మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతంచిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి కోరారు.ఈ జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగులు ప్రవేట్ ఉద్యోగాలు సాధించి గొప్ప ఆశయంతో యువత ముందుకు వెళ్లాలని వారు తెలిపారు.

# కోదాడ 18వ వార్డులో ప్రమాదకరంగా కల్వర్టు

**– కల్వర్టు నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికుల వేడుకోలు**



కోదాడ, అక్టోబర్ 24 ( నిజం చెపుతాం )కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు 18 వ వార్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్క వీధి మొదట్లో డ్రైనేజీపై నిర్మించిన కల్వర్టు సగభాగం కూలిపోయి తేలిన ఇనుప చూవ్వలతో ప్రమాదకరంగా మారింది. కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు స్థానికంగా నివసించే ప్రజలు ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలో ఇప్పటికీ అనేకమంది డ్రైనేజీ కాలువలో పడి గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందారని ఎటువంటి ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు కల్వర్టును నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆ వీధిలో నివసించే స్థానికులు కోరుతున్నారు.

# నిరుద్యోగ యువతీ, యువకులకు ఉత్తమన్న కల్పిస్తున్న సువర్ణ అవకాశం మెగా జాబు మేళ

హుజూర్ నగర్ అక్టోబర్ 24 నిజం చెపుతాం న్యూస్ నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ పట్టణంలో పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ హైస్కూల్ (పాత విజ్ఞాన్) లో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళ్లకు ఆశావుల నుండి(30 వేల నిరుద్యోగులునుండి) వస్తున్న అన్యోన్య స్పందన కారణంగా మెగా జాబ్ మేళా ను ఈనెల 25వ తారీకు శనివారం 8 గంటల నుండి ,26వ తారీకు ఆదివారం వరకు కొనసాగిస్తూ జాబ్ మేళాకు అటెండ్ అయిన ప్రతి నిరుద్యోగ యువతకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయి మెగా జాబ్ మేళాకు హాజరగు నిరుద్యోగయువతి,యువకులు వారి వెంట వారికి సంబంధించిన ఐదు బయోడేటా కాపీలు తీసుకుని రాగలరని




# గణపవరంలో ధాన్యం కొనుగోలు ఐకెపి సెంటర్ ప్రారంభం

**-రైతుల సంక్షేమానికి నూతన వికాసం ఐకెపి కేంద్రం-**

**- కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి.**

కోదాడ రూరల్,అక్టోబర్ 24( నిజం చెపుతాం ) జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సేర్ప్ ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ మండలం గణపవరం గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సన్న, దొడ్డు వడ్లు ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి సెంటర్ ను కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి కమ్యూనిటీ కోఆర్డినేటర్ పరిమళ మాట్లాడుతూ. కొనుగోలు కేంద్రంలో 21 రకాల ధాన్యాన్ని కొనడం జరుగుతుందని. ధాన్యం రేటు క్వింటా ఏ గ్రేడ్ 2389, కామన్ గ్రేట్ 2369 రూ, కొనుగోలు చేయబడునని అన్నారు. ధాన్యం క్వింటాకు 500 రూ, బోనస్ ను ప్రభుత్వంఇస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క రైతు పట్టాదారి యొక్క వాడకంలో ఉన్న బ్యాంకు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రిజిస్ట్రేషన్ సీరియల్ ప్రకారం 17 శాతం ఫ్యాక్ లోపు ఉన్న తాలు



మరియు మట్టి మట్టి పేల్లలు లేని దాన్నే మాత్రమే కొనుగోలు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ ఇర్ల నారప్ప రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాబిశెట్టి నాగ ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య, బల్గూరి మైసయ్య , వెంకటేశ్వర్లు, ఇరుగురి రామారావు, రవి యాదవ్, మాస్టర్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ రోశయ్య, రవి, గురువయ్య, ఐకెపి మహిళా సంఘ సభ్యులు విఓ అధ్యక్షురాలు బి. అనిత, కార్యదర్శి. బి. విజయ, కోశాధికారి. జె. రమాదేవి, విఓఏ. రామ సుశీల, ట్యాబ్ ఆపరేటర్ పి. రమాదేవి, కమిటీ సభ్యురాలు వి. లక్ష్మి మరియు గ్రామ నాయకులు పెద్దలు తదితరులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గిరిజనుల విశిష్ట దైవం తుల్జా భవాని

**- మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

నిజం చెబుతాం అక్టోబర్ 24 కడ్తాల్: బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాత అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని ఆలయంలో తుల్జామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో వేద పారాయణం, మండప పూజ, ప్రధాన హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోజ్య మహారాజ్ , మాజీ సర్పంచులు భిక్య నాయక్, హరిచంద్ నాయక్,రాములు నాయక్,డైరెక్టర్ సేవ్య నాయక్, గానుగుమర్ల తాండ మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, శంకర్ నాయక్,లక్ష్మణ్ నాయక్,రాజు నాయక్,శీను నాయక్,టిక్ లాల్ నాయక్,నరేష్ నాయక్,రూప్ సింగ్ నాయక్, శీను, అంజి,రాజు,రవి, రెడ్యా బిచ్యా,హరియా ,జగన్ చందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకుడుకి పరామర్శ

నిజం చెబుతాం అక్టోబర్ 24 కడ్తాల్ : కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన తలాటి స్వామి వారి ముగ్గురు కుమారులతో కలిసి బైక్ పై వెళుతుండగా యాచారం మండలం తమ్మలోని గూడెం గేట్ వద్ద ట్రాక్టర్ ఢీకొని అభిరామ్, హార్దిక్ రామ్ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో కాంగ్రెస్ నాయకుడు స్వామి, ఆయన కుమారుడు సాత్విక్ రామ్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్వామి, సాత్విక్ లను శుక్రవారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాద సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి, బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా తగిన సాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహా, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్కపోతు నర్సింహా, మరియు ముద్విన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# అన్నదాత సేద్యానికికి అండగా ఉంటాం..

**- పత్తి, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

షద్ నగర్ అక్టోబర్ 24 (నిజం చెపుతాం )బీఅన్నదాతకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుంది.. వారు పండించే పంటకు మద్దతు ధర ఉంటుంది.. చివరిదాకా అన్ని విధాల రైతులకు అండగా ఉండేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా కేశంపేట మండలంలో కొత్తపేట గ్రామంలో పిఎసిఎస్ లో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో పత్తిని ప్రస్తుతం 8110 కి క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే వరికి 2389 తో పాటు రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇక మొక్కజొన్న రూ. 2400 మద్దతు ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన



కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యం, పత్తి విషయంలో నాణ్యత పాటించి మంచి ధరలను అందుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. సన్నబియ్యానికి కూడా మంచి ధర ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారం రోజుల లోపే డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అనవసరంగా ఎవరో చెప్పిన మాటలు విని రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోకూడదని, ప్రభుత్వం ద్వారా మంచి ధర వస్తుందని వెల్లడించారు. అధికారులు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని రైతులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రైతుల విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ఇబ్రహీం, దామోదర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# సీలీ ఇండియా మ్యాట్రెస్ నూతన ఆవిష్కరణ భారత మార్కెట్లోకి విడుదల...

సోమాజిగూడ, అక్టోబర్ 24(నిజం చెప్తాం): ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడవుతున్న మ్యాట్రెస్ బ్రాండ్ 'సీలీ ఇండియా (%ాముశ్రీఎ ×అఎఱు%) ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్' తన నూతన ఆవిష్కరణ పోస్చర్ అడ్వాన్స్ శ్రేణిని భారత మార్కెట్లో విడుదల చేసింది. ఈ ఆవిష్కరణ అంతర్జాతీయ నైపుణ్యంతో రూపుదిద్దుకుని భారతదేశంలో తయారు చేయబడింది. హైదరాబాద్లో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నటి రూమా శర్మ ముఖ్య అతిథిగా పాల్గొనగా, సీలీ ఇండియా నేషనల్ సేల్స్ హెడ్ కుషాల్ సింగ్ యాదవ్, మార్కెటింగ్ హెడ్ %వీం%. సోనాలి డే మరియు సీలీ ఇండియా బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా కుషాల్ మాట్లాడుతూ సీలీ మ్యాట్రెస్లు ప్రపంచస్థాయి టెక్నాలజీతో భారతీయ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయని అన్నారు. ఈ కొత్త లైన్లో లేటెక్స్, ఆర్థో, ప్లస్ మోడల్స్ ఉన్నాయని, ఇవి వెన్నెముకకు సరైన మద్దతు ఇచ్చి, సుఖమైన నిద్రను అందిస్తాయని



తెలిపారు.సీలీ ఇండియా మార్కెటింగ్ హెడ్ సోనాలి మాట్లాడుతూ, సీలీ పోస్టర్ అడ్వాన్స్ ఆధునిక సపోర్ట్తో పాటు సాఫ్ట్ కంఫర్ట్ను అందిస్తుందన్నారు. భారతీయ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా కలర్లు, డిజైన్లు జాగ్రత్తగా రూపొందించబడ్డాయని తెలిపారు.

# గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 నిజం చెబుతాం ఉప్పల్ లోని విజయపురి కాలనీ లో మౌలానా ఇంట్లో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్రెడ్డి హాజరయ్యారు. ఉప్పల్ డివిజన్లోని విజయపురి కాలనీ లో గురువారం రాత్రి మౌలానా ఆధ్వర్యంలో గ్యార్మీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, అన్వర్ పాషా ,నాగూర్ పాషా,అఫ్జల్, వాయిద్, బోడిగా మల్లేష్ గౌడ్,మోహన్, ప్రశాంత్ రెడ్డి,శ్రీనివాస్, పాల్గొన్నారు



# ఉప్పల్ మున్సిపల్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 నిజం చెబుతాం ఉప్పల్ మున్సిపల్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్, సిటీ న్యూరో సెంటర్ ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ స్టేడియంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురికి ఉచితంగా బిపి, సుగర్, లివర్ తదితర పరీక్షలు నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి రఘురాములు, కార్యదర్శి వేముల తిరుపతి రెడ్డి, జాజుల నగేష్ గౌడ్, మాడుగుల మోహన్ రెడ్డి, శాగపురం శ్రీహరి గౌడ్, పెద్దోళ్ల నాగిరెడ్డి, గరిమాజి శ్రీనివాసాచారి, గడ్డం సుబ్బా రెడ్డి, గంటా రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్ శెట్టి, మల్లా రెడ్డి, అన్న బాల కృష్ణ, వెంకటేష్, మేడిపల్లి నవీన్ చారి, పలువురు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు నిత్యం



వ్యాయామం చేయాలని సూచించారు. నడకతో పాటు శారీరక వ్యాయామం కూడా ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిటీ న్యూరో సెంటర్ సిబ్బంది బి. ఇనాక్, శ్రీజ, దివ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# సిపి ఆఫీస్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**- విద్యార్థులకు ఆయుధాల వాడకం పై అవగాహన.**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పోలీసులు నేరస్థుల పట్ల వాడే ఆయుధాల పై విద్యార్థులకు సైబరాబాద్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ నెల 21 న నిర్వహించిన పోలీసుల అమరవీరుల దినోత్సవాల్లో బాగంగా శుక్రవారం రోజు శేరిలింగంపల్లి మండల పరిధిలోని విద్యా హై స్కూల్ తో పాటు 15 విద్యా సంస్థల నుండి దాదాపు 8.9మంది విద్యార్థులు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమ%శీ%లో పాల్గొన్నారు. డీసీపీ సృజన ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన హార్స్ రైడింగ్, డాగ్ షో, పరేడ్ నిర్వహించి అబ్బురపరిచారు. విద్యా హై స్కూల్ కరస్పాండెంట్ త్రిమూర్తులు పొన్నాడ మాట్లాడుతూ విద్యార్థులకు



చిన్నప్పటినుండే ఇలాంటి కార్యక్రమాలు చేపడితే పోలీసులు పట్ల గౌరవం పెరుగుతుందని, వారి వల్లే ఈ సమాజంలో శాంతి భద్రతలు కొనసాగుతున్నాయని కొనియాడారు.

# కొత్త దశకు తెరలేపిన "మైకస" విల్లా ప్రాజెక్టు





సోమాజిగూడ, అక్టోబర్ 24(నిజం చెప్తాం): హైదరాబాద్ రియల్ ఎస్టేట్లో కొత్త దశను తెరలేపిన నూతన విల్లా ప్రాజెక్టు 'బొల్లినేని' మైకాసాను ప్రారంభించినట్టు ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ షాంగ్రిలా ఇన్ఫ్రాకాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, చైర్మన్ బొల్లినేని సీనా తెలిపారు. హైదరాబాద్ బేగంపేట్ లోని టూరిజం ప్లాజాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును పటాన్చెరు సమీపంలోని ఇస్నాపూర్లో ముంబై నేషనల్ హైవే పక్కన రూపుదిద్దుకొంటున్నదన్నారు. ఇందులో మొత్తం 391 విల్లాలు ఉండగా, కేవలం 18 నెలల వ్యవధిలోనే పూర్తి చేసి, హైదరాబాద్ నగర అభివృద్ధిలో మైలురాయిగా నిలువనున్నట్టు తెలిపారు. ఇంటి స్వాధీనానికి ముందు ఎలాంటి ఇఎమ్ఐలు లేకుండా కొనుగోలుదారులకు ఆర్థిక విషయంలో ఉపశమనం కలిగిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వన్ నైన్ రీజో ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, ఎండి కె.క్రాంతికుమార్ రాజు, వెండ క్యాపిటలిస్ట్ ఎన్.ఎం. వినయ్, మిసెస్ యూనివర్స్ హేమలతా రెడ్డి, బ్రూటిఫుల్ కాఫీ ఇండియా కో-ఫౌండర్ సనా, నటి లక్ష్మి వర్మ, సుధాజైన్ పాల్గొన్నారు.

# నాగమల్యాల గ్రామంలో గాలికుంటూ వ్యాధి టీకాలు



నేరడిగొండ అక్టోబర్ 24( నిజం న్యూస్, ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని నాగమల్యాల గ్రామంలో శుక్రవారం పశు వైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. నాగ మల్యాల గ్రామంలో దాదాపు 90 పశువులకు టీకాలు వేసినట్టు పశు వైద్య అధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ తెలిపారు. ఇందులో బి ఎల్ ఓ వెంకటరమణ, గోపాలమిత్ర కూన సురేష్, ఎల్ ఎన్ ఏ అరుణ్, ఓఎస్ శివ ఉన్నారు.

# డిండి మండలకేంద్రములో మహబూబ్ సుబానీ దర్గా వద్ద అన్నదాన కార్యక్రమము

**- అన్నదాన కార్యక్రమమునకు పాల్గొన్న రాజకీయ, నాయకులు**




డిండి అక్టోబర్ 24, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రంలోని మహబూబ్ సుహానీ దర్గా వారోత్సవాములో భాగముగా శుక్రవారము రోజు అన్నదాన కార్యక్రమాన్ని డిండి ముస్లిం మైనారిటి కమిటీ ఆధ్వర్యములో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు పాల్గొన్నారు ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఉమర్, ప్రధాన కార్యదర్శి ఖయ్యూం, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావ్, కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటి అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు పోలా వెంకటేష్, బాధమోని శ్రీనివాస్ గౌడ్, షేఖ్ రహీమ్,పొలం లక్ష్మణ్, సాలయ్య, నూకం వెంకటేష్, డి జె మల్లేష్, రాజేందర్ రెడ్డి, పున్న దినేష్, కృష్ణ నాయక్, భారత రాష్ట్ర సమితి పట్టణ యూత్ అధ్యక్షులు మహమ్మద్ రశీద్, పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను, గుర్రం సురేష్, అయ్యూబ్ ఖాన్, ఖదీర్, అబ్దుల్ కలీమ్, అబ్దుల్ సలీమ్, బాసీద్, నసీర్, నీరంజన్, జవ్వద్, ఖయ్యుమ్, అబ్దుల్లా, బాబా, జహం గీర్, ఇస్మాయిల్, యూత్ కమిటీ సభ్యులు , సోహెబ్, మెహెరాజ్, అవైజ్, సోహైల్, మొహమ్మద్ అఫ్నాన్, మొయిన్, జానీ, సమీర్, జహీర్, ఫిర్దోస్, హుస్సేని, ఇంతియాజ్, బాబా, షేఖ్ సోహెల్, సయ్యద్ బాబా, హాజీ, మీట్టు, ఆసీఫ్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దొరికిన ఫోనును పోలీస్ వారికి అప్పజెప్పిన పత్రిక విలేఖరి సింగం కృష్ణ




సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్24,(తెలంగాణ గళం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ గన్నేరు ప్రాంతంలో పత్రికా విలేఖరి సింగం కృష్ణ రాచకొండ జలపాతాలను చిత్రీకరిస్తున్న సమయంలో వారికి ఫోన్ దొరికినది.ఈ ఫోనును సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జె. జగన్,కి అప్పజెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మహేందర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం,శ్యామ్ సుందర్ రెడ్డి,గిరిధర్,భద్రయ్య,లింగారెడ్డి,రాము,పోలీస్ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు..


SWAMY RAMANANDA TIRTHA RURAL INSTITUTE
Jalalpur, Bhoodan Pochampally (M), Yadadri Bhuvanagiri Dist. - 508 284, Telangana.
(An Institute of PR & RD Department, Government of Telangana)
E-mail : srtri@rediffmail.com Website : www.srtri.com www.facebook.com/srtri1
Mobile : 9948466111, 9133908111, 9133908222, 9133908000

Dr. N. Kishore Reddy, M.A., M.Phil., Ph.D
Chairman

తేది: 24/10/2025

పత్రికా ప్రకటన
పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ -తెలంగాణ ప్రభుత్వం వారి
స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో
నిరుద్యోగ యువతీ-యువకులకు
ఉచిత శిక్షణ తో పాటు ఉద్యోగం కల్పించబడును.
ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు అర్హత మరియు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

| క్రమ సంఖ్య | శిక్షణా కార్యక్రమము | కాల పరిమితి | అర్హత |
|---|---|---|---|
| 1 | బేసిక్ కంప్యూటర్స్ (డాటా ఎంట్రీ ఆపరేటర్) | 2 నెలలు | ఇంటర్మీడియట్ పాస్ |

సమీప రైల్వే స్టేషన్లు: బీబి నగర్, భువనగిరి, సికింద్రాబాద్
అడ్మిషన్లకు చివరి తేదీ: 01.11.2025 (శనివారం)
ఇతర వివరాలకు : 9133908000, 9133908111, 9133908222, 9948466111

చైర్మన్
CHAIRMAN
Swamy Ramananda Tirtha Rural Institute
Jalalpur (V), Pochampally (M),
Yadadri Bhuvanagiri District-508 284. T.G.

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 24:నిజం చెపుతాం (మహేష్) :- తెలంగాణ ప్రభుత్వ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగం కల్పించడానికి ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమాలు గ్రామీణ/పట్టణ నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించినవి.శిక్షణా కార్యక్రమము: బేసిక్ కంప్యూటర్స్ (డేటా ఎంట్రీ ఆపరేటర్) కాలపరిమితి: 2 నెలలు అర్హత:ఇంటర్మీడియట్ పాస్చివరి తేది ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 01, 2025 శుక్రవారం నాటికి దరఖాస్తు చేసుకోవచ్చు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉ ద్యోగం కల్పిస్తారు. దరఖాస్తు చేసిన గ్రామీణ అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం కలదు.కావలసిన పత్రాలు:లి అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్లి పాస్‌పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డుసంస్థ చిరునామా: స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, జలాల్ పూర్(గ్రా), భూదాన్ పోచంపల్లి (మం), యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణా – 508284. హైదరాబాద్– దిల్ సుఖ్ నగర్ నుండి 524 నంబర్ బస్ సౌకర్యం కలదుసమీప రైల్వే స్టేషన్లు: బీబీనగర్, భువనగిరి, సికింద్రాబాద్ సంప్రదించవలసిన నంబర్లు: 9133908000, 9133908111, 9133908222.ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. పత్రికా ప్రకటనలో ఇవ్వబడిన సమాచారం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ హస్టల్ భోజన వసతి తో పాటు ఉద్యోగం ఉపాధి కోర్సుల్లో ప్రవేశాలు18 ఏళ్లు నిండిన వారికి మాత్రమే. ఆపై ఉ ద్యోగం కూడా.. సద్వినియోగం చేసుకోండి..

# సొంత నిధులచే రోడ్డు మరమ్మత్తులు చేయించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్24, (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం మేళ్లచెరువు కు వెళ్లే రోడ్డు,అక్కడ నుంచి నేల్దాం పాడు గుట్టల పైభాగం,రాచకొండ లోని పెద్దమ్మ గుడి వరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది.నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి,ప్రజలు,రైతుల కోరిక మేరకు రోడ్డు మార్గాన్ని తన సొంత నిధులచే మరమ్మతులు చేయించారు.ఈ నేపథ్యంలో వ్యవసాయదారులు,రైతులు ఆయనకు శాలువా కప్పి సత్కరించి,కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటును సాధించిన నలుగురుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

**- ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్**



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్24,(నిజం చెపుతాం):ఎంబిబిఎస్ లో ర్యాంకు సాధించి పై చదువులకు పేదరికం వల్ల ఆటంకం ఏర్పడిన చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్ర మధుశ్రీ,కి 50,000 యాభై వేల రూపాయలు,మర్రిగూడం మండల కేంద్రానికి చెందిన ఈద గిరి,కి 50,000 వేల రూపాయలు,కొండ మల్లేపల్లి మండలం ఎస్సి కాలనీ కి చెందిన అందుగుల తేజశ్రీ,అందుగుల ప్రవల్లిక,ల కు 50,000 వేల రూపాయలు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్,భాస్కర్ సూచన మేరకు డైరెక్టర్ అశోక్,చేతులమీదుగా మొత్తం 1,50,000 లక్షా యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు.మునుముందు వారి ఎంబిబిఎస్ చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**- విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి**
**- తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిన్నచూపు**
**- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్**



చౌటుప్పల్,అక్టోబర్24(నిజం చెపుతాం):భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాతృశ్రీ డిగ్రీ కళాశాల,అరవిందో జూనియర్ కళాశాల మరియు నలంద కళాశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా వ్యవహరిస్తున్న మొండి వైఖరిని మానుకోవాలని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కానీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటన్నారు.విద్యారంగ సమస్యలు చెప్పుకుందామంటే రాష్ట్రంలో విద్యకు మంత్రి లేకపోవడం,మధ్యం శాఖకు మంత్రిని పెట్టడం ఈ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాలి అని అన్నారు.ఇప్పటికే గ్రామాల నుంచి కళాశాలకు వస్తున్న విద్యార్థులు గ్రామాలలో బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని,అధికారులు స్పందించలేని పరిస్థితిలో ఉన్నారని తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు.లేనిచో మండలంలో ఉన్న విద్యార్థులు అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్,నలంద డిగ్రీ కళాశాల అధ్యక్షులు ప్రవీణ్ నాయకులు ఆకాష్,శివ,విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులను అరికట్టాలి



ఇచ్చోడ అక్టోబర్ 24,(నిజం చెపుతాం) : నిన్న గట్కేశ్వర్ హైదరాబాదులో గోరక్షకుడు సోన్ ప్రశాంత్ అనే వ్యక్తి పై ఇబ్రహీం తుపాకితో కాల్చిన దాడికి నిరసనగా శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు బ్రహ్మానందం మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఎంఐఎం ఆ జెండాతో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రజాకారు పాలనను గుర్తు చేస్తుందని తెలిపారు హిందువులపై దాడులను ఇకనైనా అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం, మండల అధ్యక్షుడు తహరి రమేష్, మాజీ ఎంపిటిసి, జడ్పిటిసి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి.టి యు సి ఐటి యు సి ఐ డిమాండ్. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా, కమీషనర్ కి వినతిపత్రం."మున్సిపల్ కార్మికులకు నెలకు 26వేలు కనీస వేతనం ఇవ్వాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,కమీషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి.ఎం.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లలో,128 మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కార్మికులు శానిటేషన్ ఇతర పనులు చేస్తున్నారన్నారు.వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21000/-,ఇతర అలివేన్సులు 05 వేలు మొత్తం కలిపి 26,000/- చెల్లిస్తున్నారన్నారు.తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ,రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం రూ. 15,600/- మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ,శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు తప్ప,జీతాలు పెంచడంలేదని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ డ్రైవర్లకు మేడే కానుక 1000 రూపాయలు ఇవ్వాలన్నారు.ప్రమాద ఇన్సూరెన్స్ 20 లక్షలు,అంత్యక్రియల ఖర్చు 20వేలు ఇవ్వాలన్నారు.ఈఎస్ఐ పథకాన్ని ప్రవేటు ఆసుపత్రులకు అనుసంధానం చేయాలన్నారు.పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న రక్షణ పరికరాలైన గ్లౌజులు,షూస్, టార్చ్ లైట్స్,ఆప్రాన్స్,మాస్కులు,సబ్బులు,నూనెలను అవుట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే ఇవ్వాలన్నారు.ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి,నేరుగా మున్సిపల్ శాఖ నుండి వేతనాలు ఇవ్వాలన్నారు.కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు.మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని,లేనిచో త్వరలోనే యూనియన్ ఆధ్వర్యంలోచలో హైదరాబాద్ నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే.రాజేశ్వర్,కిరణ్,ఎన్.రవికుమార్, కే.శివకుమార్,నాగరాజు,శంకరయ్య, గ%శీ%గాధర్, శాంతికుమార్,శ్రీధర్,సైదులు, యాదమ్మ ,లక్ష్మి,శైలజ,సుజాత,నీల,నవనాథ్, రాజు,హనుమంతు,నరేష్, నవీన్,వెంకటి లక్ష్మీ,,సుశీల మమత,రమేష్,ప్రశాంత్,లక్ష్మి, భరత్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నర్సంపేట పట్టణంలో కాలువల పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 24(నిజం న్యూస్).నర్సంపేట పట్టణంలోని పలు వార్డుల్లో కాలువల పనులు సగం వరకు మాత్రమే పూర్తి చేసి వదిలేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 18వ వార్డులో పరిస్థితి దారుణంగా మారిందని అక్కడి ప్రజలు మరియు వార్డు సభ్యులు వాపోతున్నారు.వర్షం పడితే కాలువలు సరిగ్గా లేకపోవడం వల్ల నీరు ఇళ్లల్లోకి చేరుతున్నదని, మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వ్యాపిస్తున్నదని వారు తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ సిబ్బందిని కోరినా స్పందన లేకపోవడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు.ఇప్పటికైనా మిగిలిన కాలువ పనులను పూర్తి చేసి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను స్థానికులు మరియు వార్డు సభ్యులు కోరుతున్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఓర్సు రాజేందర్

**- నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 24(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన ఓర్సు రాజేందర్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓర్సు రాజేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గంలో గత పదిహేను సంవత్సరాలుగా బీసీల బలోపేతానికి నిత్యం కృషి చేస్తున్న డ్యాగల శ్రీనన్న పోరాటాలను చూసి నేను కూడా బీసీ సమాజం మార్పు కోసం, అభివృద్ధి కోసం క్షేత్ర స్థాయిలో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ బీసీ ల సమస్యలపై పోరాటం చేస్తానని తెలుపుగా డ్యాగల శ్రీనన్న నన్ను గుర్తించి నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ నియమిస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందని అన్నారు. డ్యాగల శ్రీనన్న నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో బీసీల బలోపేతంతో పాటు ఐక్యత కోసం నావంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనన్న లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా నా నియామకానికి సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి ఓర్సు ముత్తయ్య, బీసీ సంఘం నాయకులు, ఓర్సు ఇంద్రయ్య, సాయికుమార్, సారంగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయి ఉర్సు పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయ బృందం...!!

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 24 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతరం శివారు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఉమామహేశ్వర్ 9వ తరగతి ఇటీవల మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ ఉర్సు పోటీలలో పాఠశాల నుంచి వరంగల్ జిల్లా తరపున పాల్గొనగా అందులో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది అని ప్రిన్సిపల్ జి. ఉపేందర్ రావు తెలిపారు . జమ్మూ కాశ్మీర్లో ఈనెల 26 నుంచి 30 వరకు జరిగే అండర్ 17 ఎస్ జి ఎఫ్ ఐ జాతీయస్థాయి ఉర్సు పోటీలకు ఎంపికయ్యారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి ఉమామహేశ్వర్ ని ప్రిన్సిపాల్ జి .ఉపేందర్ రావు, పిడి కె ఎస్ వర్మ,



ఉర్సు మహబూబాబాద్ జిల్లా సెక్రటరీ జావిద్, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సేవా కార్యక్రమంలో.. విరాజిల్లిన ఆత్మీయత,ఆప్యాయత






**- నటి,వర్షిని వరుమణి**


రామగుండం అక్టోబర్ 24, (నిజం న్యూస్)సేవ కార్యంలో..అపాయ్యత విరాజిల్లిందని,ఆత్మీయత వికసించిందని,యూట్యూబ్ నటి,జబర్దస్త్,శ్రీదేవి డ్రామా కంపెనీఫేం వర్షిణి వరుమణి అన్నారు.ఆదిలాబాద్ కు చెందిన బోయినపల్లి కిరణ్ కుమార్,వీణశ్రీ ముద్దుల కూతురు విద్మహి మొదటి పుట్టిన రోజు ఈ రోజు,గోదావరిఖనికి చెందిన విద్మహి తాతయ్య,అమ్మమ్మ వరుమణి వాణి, వేణుమాధవ్,తమ మనవరాలికి అపూర్వ కానుకను ఇచ్చారు.మహత్కార్యం చేపట్టారు.జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో..ప్రశాంత్ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు"స్కూల్ బ్యాగ్"లను వర్షిణి చేతుల మీదుగా,అందించారు.ఈ సందర్భంగా ఈ సేవా కార్యాన్ని అభినందించారు.ఫౌండేషన్ కార్యనిర్వాహకుడు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో..పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల,విద్యా కమిటి చైర్మన్ లక్ష్మి తదితరులున్నారు.

# బస్సు దుర్ఘటన చాలా బాధాకరం సంతాపం తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల అక్టోబర్ 24, (నిజం చెపుతాం) హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా .లక్ష్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన 21 మంది వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.మరణించిన వారి కుటుంబాలకు లక్ష్మారెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సింగరేణి ఆసుపత్రుల్లో..వైద్యుల నియామకం కాంట్రాక్టు పద్ధతిలో..



రామగుండం అక్టోబర్ 24, (నిజం న్యూస్) సింగరేణి ఆసుపత్రులలో.. కాంట్రాక్టు పద్ధతిలో కొత్తగా,23 మంది వైద్యులను నియమిస్తూ.. యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.గోదావరిఖని ఆర్ జి-1 ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రికి డా. పారుపల్లి సాహితీ,డా.సోని బానోతు, డా.జహా ఫతీన్ ను నియమించారు.అర్ జి-2,ఎస్ ఈ సీ-3 డిస్పెన్సరీకి డా.ముత్యాల మధు,అర్ జి- 3 సిస్టమ్ డిస్పెన్సరీకి డా.ఎం.నాగమణిని నియమించినట్లు అధికారులు తెలిపారు.

# తాను చదువుకున్న స్కూలుకు కంప్యూటర్ వితరణ

**- ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ప్రతి ఒక్కరూ తనకు తోచిన విధంగా సహాయం అందించాలి**

**- మునిగంటి వీర బ్రహ్మచారి**



తొర్రూరు అక్టోబర్ 24(నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రం గుర్తూరు గ్రామాలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నంత పాఠశాలకు పూర్వ విద్యార్థి మునిగంటి వీరబ్రహ్మచారి శుక్రవారం కంప్యూటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎన్ వి సత్యనారాయణ మాట్లాడుతూ, పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి మునిగంటి వీర బ్రహ్మచారి 1997 98 ఎస్ ఎస్ సి జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి చదువుకున్నారని ఆయన చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలని కంప్యూటర్ వితరణ చేయడం అభినందనీయమని తెలుపుతూ, విద్యార్థులు విద్యను అభ్యసించి పాఠశాల తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు కూడా ఉన్నంత స్థాయికి చేరిన తర్వాత చదువుకున్న పాఠశాలకు గ్రామానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వీరబ్రహ్మచారి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ విసంపల్లి బాలకృష్ణ, దాసరోజు నాగేంద్ర చారి, శ్రీలత, నవ్య, ఉపాధ్యాయులు పి శ్రీనివాస్, ఇ రాజ్ కుమార్, కె రాణి, డి కల్పన, పి వెంకటయ్య, ఎస్.కె జాఫర్ అలీ, జి రమేష్, ఏఏపిసి రేణుక, ఓ ఎస్ మౌర్య, బీఈడీ ట్రైనర్స్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో..సమీక్ష సమావేశం



రామగుండం అక్టోబర్ 24, (నిజం న్యూస్) జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని,ఐ డి ఓ సి మీటింగ్ హాల్‌లో జిల్లా పంచాయతీ అధికారి అధ్యక్షతన,బిల్ కలెక్టర్లు,పంచాయతీ కార్యదర్శులు మరియు మండల పంచాయతీ అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది.సమావేశంలో టాక్స్ కలెక్షన్,సానిటేషన్, విజిబుల్ క్లీన్లినెస్, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీనింగ్,సేగ్రిగేషణ్ షెడ్ నిర్వహణ,ఫాగింగ్,సిటిజెన్ సర్వీసెస్,ట్రేడ్ లైసెన్సుల క్లియరెన్స్, డ్రింకింగ్ వాటర్ ఇష్యూస్,క్లోరినేషన్, రికార్డుల నవీకరణ,డి ఎస్ ఆర్ యాప్ వినియోగం మరియు పి యం ఏ వై (జి) వంటి అంశాలపై చర్చించబడింది.జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ,అధికారులు గ్రామస్థాయిలో శుభ్రత,వంద శాతం పన్నుల వసూళ్లు మరియు ప్రజా సేవల అందజేతలో ప్రత్యేక దృష్టి పెట్టాలని,అలాగే పై ఎజెండా అంశాల అమలులో ఏ నిర్లక్ష్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని చెప్పటం జరిగింది.సమావేశంలో..డివిజనల్ పంచాయతీ అధికారులు పెద్దపల్లి మరియు మంథని, ఈఈ హౌసింగ్ మరియు ఈఈ మిషన్ భగీరథ పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ఏ టూ జెడ్ మెడికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్




జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)అక్టోబర్ 24: భూపాలపల్లి పట్టణంలోని పాత జంగేడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ టూ జెడ్ మెడికల్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు షాపు నిర్వాహకులు పూల బొకే అందించి స్వాగతం పలికారు. షాపును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. భూపాలపల్లి ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఔషధాలు, వైద్య అవసరాలన్నీ ఒకేచోట లభించే విధంగా %ూ% టూ జెడ్ మెడికల్ షాపు ను ప్రారంభించడం ఆనందకరమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం దుకాణ యజమానులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే మెడికల్ సేవలను అందిస్తామన్నారు. అనంతరం నిర్వాహకులకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి అభినందించారు. ఎంచుకున్న రంగంలో దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ఆకస్మిక పరిశీలన..



రామగుండం అక్టోబర్ 24,( నిజం న్యూస్)జిహెచ్ఎంసి పార్కును ఆకస్మికంగా.. పరిశీలించిన,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్జూబ్లీహిల్స్ రోడ్ నెం.45 లో నిర్మాణంలో ఉన్న జీహెచ్ఎంసీ పార్కు పనులను ఆకస్మికంగా పరిశీలించారు. గతంలో చెత్తా చెదారంతో నిండి ఉన్న,ఈ ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా..పార్కు నిర్మాణం చేయాలని కొద్ది రోజుల క్రితం జీహెచ్ఎంసీ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ నేపథ్యంలో పనులు జరుగుతున్న తీరును ఈ రోజు పరిశీలించారు.పార్క్ లో పనిచేస్తున్న కార్మికులతో కొద్ది సేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాను.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి



తొర్రూరు టౌన్ అక్టోబర్ 24 (నిజం చెప్పుతాం) మున్సిపల్ కార్మికులకు నెలకు 26వేలు కనీస వేతనం ఇవ్వాలని మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( టి యు సి ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్మికులతో తొర్రూర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,ఇంచార్జ్ మేనేజర్ కట్టస్వామి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టీయూసీఐ మహబూబాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లలో, 128 మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కార్మికులు శానిటేషన్ మరియు ఇతర పనులు చేస్తున్నారన్నారు. వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు 21000/-, ఇతర అలివేన్సులు 05 వేలు మొత్తం కలిపి 26,000/- చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం 15,600/- మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ, శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు తప్ప, జీతాలు పెంచడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఇన్సూరెన్స్ 20 లక్షలు, అంత్యక్రియల ఖర్చు 20వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న తొర్రూర్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి తోపాటు రామ నర్సయ్య,మాచర్ల మురళిధర్మారపు రాజు గుడెల్లి సోమయ్యమంగళపల్లి రాములుమలిచేటి యాకయ్యసోమయ్య వెంకన్నవంగాలచంద్రమ్మమంగళపల్లిరమ నగర కంటి వెంకటమ్మ ,నరసమ్మస్వరూప
పల్ల సోమక్క తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం పై సీఎంకి నివేదిక అందజేస్తాను- మంత్రి వాసంశెట్టి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 24.. నిజం చెపుతాం న్యూస్... రాష్ట్రంలోని అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలివానల కారణంగా రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు మండలాల్లో పంటలు, నీట మునిగి నేలమట్టమయ్యాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పంట పొలాలను మంత్రి సుభాష్ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అధైర్య పడవద్దు.. కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉ ంటుందంటూ భరోసా ఇచ్చారు. ఎంతమంది రైతులు క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకున్నారో తెలుసుకొని ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం, కె. గంగవరం, కాజులూరు మండలాల్లో మొత్తం 36,511 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉ న్నాయని, అందులో సుమారు 2,056 ఎకరాల్లో పంటలు పడిపోయినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశ వరకు ఉన్నాయన్నారు. అకాల వర్షాల కారణంగా రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ సీజన్లో పంట అంచనా దిగుబడి సుమారు 1.49 లక్ష మెట్రిక్ టన్నులుగా ఉ ందన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటల పరిశీలనలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే 68 పీపీసీల ద్వారా ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు ఈ అక్టోబర్ 27 నుండి నవంబర్ 10 వరకు ప్రారంభమయ్యే అవకాశం ఉందని మంత్రిమంత్రి సుభాష్ వెల్లడించారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో, అక్టోబర్ 24.. నిజం చెపుతాం న్యూస్.. ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని, ప్రజారోగ్య పరి రక్షణకు కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని కె. గంగవరం మండల కేంద్రంలో శుక్రవారం పైప్ లైన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్, టి ట్రీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు జరిగే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ... కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పైప్‌లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ ట్రీ హాస్పిటల్స్, ఫౌండేషన్ బెంగళూరు సంస్థలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ప్రతినిధులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ లోకంలో ఎన్ని సంపదలు ఉన్నా ఆరోగ్యం లేకుంటే సమస్తం సూన్యమని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ఆరోగ్య రామచంద్రపురం లక్ష్యంగా పలు ఆరోగ్య సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో బాధపడే వారికి గుంటూరు తరలించి కార్పొరేట్ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి పైగా ఉచిత వైద్యం మందులు పొందారన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రభుత్వం వైద్య రంగ బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు ఆశయం మేరకు తమ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు పాల్గొని బీపీ, షుగర్, ఈఎన్టీ, స్త్రీ వ్యాధులు (గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ), పురుషుల ప్రోస్టేట్ పరీక్షలు, కంటి పరీక్షలు (ఉచిత కళ్లజోళ్ల పంపిణీతో), దంత పరీక్షలు, ఫిజియోథెరపీ వంటి పలు వైద్య సేవలను అందించారు. అలాగే సి.బి.సి., ఈ.సి.జి., డిజిటల్ ఎక్స్-రే వంటి ఉచిత నిర్ధారణ పరీక్షలు మందుల పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతకు వైద్య సేవ శిబిరాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పిల్ ఎండి అఖిల్ మల్హోత్రా, సీఈఓ ప్రదీప్ చౌహాన్, హెడ్ కె.దివాకర్, ఏపీ హెడ్ సత్య శ్రీనివాస్, సీనియర్ జిఎం కే ప్రసాద్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి సుభాష్, ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలతో సత్కరించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించండి

### - 28 ప్రజా ఉద్యమానికి సిద్ధం కండి ప్రజలకు పిలుపు-మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి.



కాకినాడ, అక్టోబర్ 24 (నిజం ప్రతినిధి):రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అధ్యర్యంలో శుక్రవారం కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ లో కోటి సంతకాల ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమం కోటి సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణ ప్రభుత్వం మెడికల్కళాశాలలుప్రైవేటీకరణనుఉ పసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్పీ చైర్మన్. విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రజా డబ్బుతో నిర్మాణం ప్రారంభమైన పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ మేనేజ్మెంట్‌కు అప్పగిస్తూ, పబ్లిక ప్రైవేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) మోడల్‌లో నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థుల నుంచి వైద్య నిపుణుల వరకు అందరిలోనూ ఈ నిర్ణయం ఆందోళన రేపుతోంది.ఈ అడుగును తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం ఉండడం వల్ల తీసుకోవాల్సిన ప్రయోజనకరమైన సంస్కరణగా అధికారపక్షం పేర్కొంటోంది. ప్రతిపక్ష వైసీపీ మాత్రం దీన్ని ప్రజల ఆస్తులను ప్రైవేటు చేతుల్లో పెట్టి సామాన్యులకు వైద్య విద్యను, ఆరోగ్య సేవలను అందని ద్రాక్షగా మార్చే ద్రోహాత్మక చర్యగా విమర్శిస్తోంది .మాజీ మేయర్ కాకినాడ సిటీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్ మాట్లాడుతూ, జగన్ కాలంలో వైద్య కళాశాలలు పేదల కలలు నెరవేర్చాయని నేడు ఆ కలలపై ప్రైవేటు ముఠాలు దాడి చేస్తున్నాయని అన్నారు. ఇది వైద్య రంగంపై దాడి కాదని %-% ప్రజల హక్కులపై దాడి" అన్నారు కాకినాడ అర్బన్ దవలప్మెంట్ మాజీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి(కుమార్) మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజల ఉన్నతి కోసం గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉ ందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిటీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్,కాకినాడ అర్బన్ దవలప్మెంట్ మాజీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కాకినాడ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్ పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, బాలత్రిపుర సుందరి మాజీ చైర్మన్ పెద్ది రత్నాజీ,మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి అరుణ్ కుమార్( బన్నీ)., కంపర బాబి , సంఘాని నందం,యార్లగడ్డ లక్ష్మి శ్రీరామచంద్రమూర్తి . ఖాలీద్ బిన వలి. బషీరుద్దీన్ . ఆలీ. బెజ్జంగి సుధాకర్. వరిపల్లి కృష్ణవేణి. దాకరపు వరప్రసాద్ .సంగాని నందం.పంతాడి బ్రహ్మానందం, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వ మెడలు వంచుతాం: వంగా గీత

### - పేద విద్యార్థుల భవిష్యత్తుకు వైయస్ఆర్‌సీపీ అండ

పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) అక్టోబర్ 24ఈరోజు పిఠాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం వద్ద"వైయస్సార్సీపీ ప్రజా ఉ ద్యమం పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు మరియు పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి వంగాగీతావిశ్వనాధ్ అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రారంభించిన ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ మేనేజ్మెంట్ కు అప్పగిస్తూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పి పి పి)మోడల్లో నడపాలని ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఇప్పటికే వైద్యరంగంలో ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా నిలిచిపోయాయని జగన్ కాలంలో వైద్య కళాశాలలు పేదల కలలు నెరవేర్చని నేడు ఆ కలలపై ప్రైవేటు ముఠా దాడి చేస్తున్న అన్నారు ఇది వైద్యరంగంపై దాడి కాదనిబి ప్రజల హక్కులపై దాడి"అన్నారు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరం జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల కార్యక్రమాన్ని మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైస్ జగన్ మోహన్ ఆదేశాలు మేరకు ఈ నెల 28 న జరగబోయే మెడికల్ కాలేజ్ ప్రజా ఉద్యమం కార్యక్రమనికి పిఠాపురం లో ఉన్న రాష్ట్ర స్థాయి జిల్లా, మరియు మండలం స్థాయివైస్సార్సీపీ ముఖ్యనాయకులు,మరియు పట్టణ మరియు మండలాల అధ్యక్షులు,వివిధ అనుబంధం సంస్థ నాయకులు, పలు విభాగలా అధ్యక్షులు, మరియు కౌన్సిలర్ లు,కార్యకర్తలు,అభిమానులు,అందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 11వ యూనిట్ చైర్మన్ గా మినర్వా రమేష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 24..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా శుక్రవారం మినర్వా విద్యాసంస్థల అధినేత రమేష్ ని ప్రత్తిపాడులో మర్యాదపూర్వకంగా కలిసారు.మోడరన్ హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ విధివిధానాలు జి. వి. రావు,రమేష్ కి సవివరంగా తెలియజేశారు. ఈ ప్రతిపాదన పట్ల రమేష్ సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు పేర్కొన్నారు.అలాగే రమేష్ ఆధ్వర్యంలో 30 మంది కూడా సభ్యత్వం తీసుకొనడానికి కార్యచరణ రూపొందించినట్లు జి.వి.రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు జి. వి. రావు తెలియజేసారు. మోడ్రన్ విద్యాసంస్థల ఉ ద్యోగులు మోడ్రన్ విద్యాసంస్థల ఉ ద్యోగులు, శ్రేయోభిలాషులు, పూర్వ ప్రస్తుత విద్యార్థులు, శ్రేయోభిలాషులు మోడరన్ హ్యూమానిటీ క్లబ్ నందు భాగస్వామ్యులుగా చేరతారని జి. వి. రావు పేర్కొన్నారు.

# విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణాలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 24తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 9వ 10వ తరగతి విద్యార్థులు వొకేషనల్ కోర్సు,బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ సబ్జెక్టులో భాగంగా పారిశ్రామిక శిక్షణాలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ కు అనపర్తి కెనాల్ రోడ్డు లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సందర్శించి విద్యార్థులకు డిజిటల్ బ్యాంకింగ్ విధానం ద్వారా కలిగే ఉపయోగాలు బ్యాంక్ యొక్కకార్యకలాపాలును బ్యాంక్ సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కె.సిద్ధర్ధా,వొకేషనల్ టీచర్స్ ఆర్.కరుణ రేఖా,విద్యార్థులు పాల్గొన్నారు.

# రద్దీరోడ్డుపై ఓలా వాహనాల పార్కింగ్

### - చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది



కాకినాడ, అక్టోబర్ 24 (నిజం ప్రతినిధి):స్థానిక దేవాలయం వీధిలో గల ఓలా ఎలక్ట్రిక్ వాహనాల షోరూమ్ యాజమాన్యం ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తోంది. గత కొంత కాలంగా వందలాది బ్యాటరీ వాహనాలు రోడ్డు మీద పార్కింగ్ చేయడంతో కొమ్మిరెడ్డి వారి వీధికి చెందిన స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క దేవాలయం వీధిలో కూడా ఈ షోరూమ్ ఎదుట పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయడం పట్ల ఆ వీధిలో ట్రాఫిక్ పూర్తిగా నిలిచి సమస్యలు ఏర్పడుతున్నాయి. షోరూం సర్వీసింగ్ కోసం వచ్చే రిపేరు వాహనాల సైతం ఇదే రోడ్లమీద అస్తవ్యస్తంగా నిలిపి ఉ ంచుతున్నారు. పైగా ఈ ఓలా షోరూం కు గోదాం లేకపోవడంతో షోరూం యజమానులు ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేస్తున్నారనీ స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల జగన్నాధపురం వద్ద కొత్త అప్రోచ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వల్ల అటు నుంచి నగరంలోకి వచ్చే వాహనాలు వార్ఫ్ రోడ్ మీదుగా కాకుండా పెద్ద శివాలయం, దేవాలయం వీధి గుండా, బాలాజీ చెరువు సెంటర్ వైపు రావడం వల్ల దేవాలయం వీధిలో గల ఈ ఓలా షోరూమ్ కు వచ్చే సరికి ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోతుంది. దీనికితోడు అసలే ఇరుకుగా ఉన్న కొమ్మిరెడ్డివారి వీధిలో ఆ ప్రాంత వాసులు తమ ఇళ్ళనుండి సిటీలోకి వెళ్లాలంటే ముందుగా తూర్పు వైపుగా దేవాలయం వీధిలోకి రావాలి! కానీ షోరూమ్ కు చెందిన టూ వీలర్ వాహనాలు రోడ్ కు రెండు వైపులా దాదాపు 50 మీటర్ల పొడవున వాహనాలు పార్కింగ్ చేయడం పట్ల అటుగా దేవాలయం వీధిలోకి వెళ్లే వాహనాలు ముందుకు కదల లేని పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, ట్రాఫిక్ పోలీసులు సత్వర చర్యలు చేపట్టి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సెక్యూరిటీ గార్డ్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి





### - మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ వర్కర్స్ యూనియన్ 8 మహాసభ

### - సిపిఐ తాటిపాక మధు

కాకినాడ, అక్టోబర్ 24 (నిజం ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ %డ% సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో శుక్రవారం మధ్యాహ్నం స్థానిక యూనియన్ కార్యాలయం వద్ద 8 వ మహాసభ రామయ్య అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ సెక్యూరిటీ గార్డ్స్ కు జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయడం లేదని, శ్రమకు తగిన వేతనం రావడం లేదని శ్రమ దోపిడీకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 138 ప్రకారంగా ఈపీఎఫ్ ఈఎస్ఐ తో కలిపి వేతనంగా 18600 మంజూరు చేయవలసి ఉండగా కేవలం 12,100 రూ.. మాత్రమే మంజూరు చేస్తున్నారన్నారు. అదనపు డ్యూటీల బకాయి వేతనాలు, ఈపీఎఫ్ ఈఎస్ఐ తో కలిపి తక్షణమే చెల్లించాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు వారాంతపు సెలవుతోపాటు 21 పండగ సెలవులు అమలు చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ ను ఆప్కాస్ లో విలీనం చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ %ఎబ% తుమ్మిన, దగ్గిన ఉపాధి నిలిపి వేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన అన్నారు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు ఇటువంటి తరుణంలో కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు వచ్చే నూతన కమిటీ సెక్యూరిట్ గార్డ్ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ సభలో మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిబాబు, సిటీ అధ్యక్షుడు మోహన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, ఎం జాన్ బాబు, కాటూరి రాజు, కే వెంకటేష్, వి వెంకటరమణ, షఫీ ఖాన్, మేరా బి, రత్నం, ఎం వెంకటలక్ష్మి, ఎస్. వెంకటలక్ష్మి, రామలక్ష్మి, వి దుర్గాభవాని, గీతా దుర్గాభవాని తదితర సభ్యులు ప్రసంగించారు.

# బాణాసంచా ప్రమాద మృతుల కుటుంబాలకు పరిహారం అందజేసిన మంత్రి సుభాష్, ఎమ్మెల్యే నల్లమిల్లి, ఎమ్మెల్యే వేగుళ్ళ

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 24 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెం ఇటీవల కోనసీమ జిల్లా రాయవరం మండలం,రాయవరం గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్స్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు ఒక్కోకుటుంబానికి నేడు కొమరిపాలెంలో 15 లక్షల రూపాయల చొప్పున పరిహార చెక్కులను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్,పిఠాపురం అండ్ అనపర్తి జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి అందజేశారు.శ్రీగణపతి ఫైర్ వర్క్స్ యాజమాన్యం నుండి కూడా మృతి చెందిన తొమ్మిది మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 2 లక్షల 50 వేలు చొప్పున పరిహారం అందజేశారు.